కథ

# ప్రేమంటే...?

• అనంత దత్తాత్రేయ •

**అర్థరాత్రి 12 గంటలు. ఒంటరిగా కూర్చునుంది లత. గదిలో సీలింగ్ ఫాన్ మెల్లగా శబ్దం చేస్తూ తిరుగుతూంది. ఆ గాలి ఆమె మనసులో చెలరేగుతున్న మంటను చల్లార్చలేక క్షణక్షణానికి వేడెక్కసాగింది.**

అంతవరకూ అలుముకొని ఉన్న నిశ్శబ్దాన్ని చీల్చివేస్తూ గోడగడియారం 12 గంటలు కొట్టసాగింది. యాంత్రికంగా లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి, కర్టెన్ ప్రక్కకు జరిపింది లత. వీధిపైకి దృష్టి సారించింది. చల్లటిగాలి ముఖాన్ని తాకింది. దరిదాపుల్లో ఆ రూపం కనిపించలేదు. అలాగే గ్రిల్ పట్టుకొని నిల్చుంది నిస్పృహాయంగా. ఇది ఆమె నిత్యకృత్యమై పోయింది. తిరిగి వచ్చి సోఫాలో కూర్చుంది లత. దృష్టి ఎదురుగా ఉన్న కేలండర్‌పై పడింది. ఆ రోజు డిసెంబర్ 29, ఆ తర్వాత రోజును తల్చుకుంటే మనసు బాధగా మూలిగింది. అకలావికలమైన మనసులోని ఆలోచనలు రివ్వున వెనక్కు తిరిగాయి.

★ ★ ★

"మాంగల్యం తంతు..." పురోహితుడు మంత్రం చదువుతున్నాడు. "శ్రీ సీతారాముల కళ్యాణము చూద్దాము రారండీ" మైకై గొంతు చించుకొని అరుస్తూంది. "ఏమండీ! కట్నం డబ్బులు పూర్తిగా ముట్టాయి?" పరంధామయ్యతో గుసగుసలాడింది పెళ్ళికొడుకు తల్లి దుర్గమ్మ.

"లేదే! ఇప్పుడే ఇస్తానని వెళ్ళాడు!" బదులిచ్చాడు పరంధామయ్య.

"ఏదీ? ఆ మూడు ముళ్ళూ పడ్డాక ఇస్తాడా?" ఆవిడ గొంతులో విరక్తి. పాషాణంలా మారింది దుర్గమ్మ మనసు. "ఆపండీ పెళ్ళి!" కటువుగా వెలువడ్డాయి ఆ అక్షరాలు దుర్గమ్మ నోటి నుంచి. తాళిబొట్టుతో ముందుకు వంగిన పెళ్ళికొడుకు కళ్ళల్లో ఆశ్చర్యం దించుకున్న తల చప్పున పైకెత్తి దుర్గమ్మవైపు చూసింది లత. ఆ చూపులో భయం. మనసు కీడును శంకించసాగింది.

"కట్నం బాపతు డబ్బులు పూర్తిగా అందక ముందే తాళికట్టటానికి వీల్లేదు" స్థిరంగా అంది

అలా అనకండి దుర్గమ్మగారు! ఇది కావనుకోండి. ఒక ఆడపిల్ల పెళ్ళి, పీటల మీదుగా ఆగిపోతే జరిగే పర్యవసానం సాటి ఆడదానిగా, నాకంటే మీకే బాగా తెల్సు. కావాలంటే నా ఇల్లు రాసిస్తాను" ప్రాధేయపడ్డాడు శేఖరం.

"ఇల్లా! ఎన్నిలక్షలొస్తాయి ఈ ఇల్లమ్మితే? మరోసారి ఖంగుమంది దుర్గమ్మ కసాయి గొంతు. "ఇంత దిక్కుమాలిన సంబంధం అనుకోలేదు! పదపద వెళ్దాం!" అంది దుర్గమ్మ.

ఆగండి! పెళ్ళి ఆగటానికి వీల్లేదు!" పెళ్ళి పందిరి మధ్యలోంచి వినిపించిందా శబ్దం. "ఎవరబ్బా ఈ ఆపద్బాంధవుడు?" తనలోతనే ప్రశ్నించుకుంటూ అటువైపు మళ్లాడు శేఖరం. రెప్పవేయటం మర్చిపోయాడేమో! కల్లార్పకుండా అలా గేచూస్తున్నాడు. తనవేత ఎడాపెడా చీవాట్లుతిన్న సాగర్ అతను.

●●●

**ప్రతి కలయికా విడిపోవటానికి మార్గం అంటారు.**

●●●

"సాగర్" అని పరుగుపరుగున వెళ్ళి అతన్ని గట్టిగా కౌగిలించుకోవాలనుకున్న కోరికను అతి కష్టంమీద ఆపుకుంది లత, తానున్న పరిసరాలు జ్ఞప్తికి రావడంతో

కట్నం డబ్బు ఎంతో నేనిస్తాను! అనుకున్న సమయానికి ఏం అంతరాయం కల్పించకుండా నిరాటంకంగా పెళ్ళి జరిపించండి!" గంభీరంగా అన్నాడు సాగర్.

లత కంటిలోంచి రెండు కన్నీటిబొట్లు చెక్కిళ్ళపైనుంచి జారి క్రిందపడ్డాయి. అవి తనని వెక్కిరించినట్లనిపించిందేమో! గట్టిగా కళ్ళు మూసుకుంది లత. సాగర్ సంస్కారానికి మనసులోనే జోహార్లు అర్పించుకున్నాడు శేఖరం.

పెళ్ళి పందింట్లో బాజా భజంత్రీలు మళ్ళీ మిన్నునంటాయి. బాపనయ్య మిగిలిపోయిన మంత్రం చదువుతున్నాడు. ఆగిపోయిన పెళ్ళికొడుకు కళ్యాణ్ మళ్ళీ తాళి కట్టడానికి సిద్ధమయ్యాడు. అక్షంతలు తీసుకొచ్చి సాగర్ చేతిలో ఉంచుతూ నూతన వధూవరులను ఆశీర్వదించండి అన్నాడు శేఖరం. అంత బాధలోనూ చిరుదరహాసం కనిపించింది శేఖర్‌లో. ఓ భారమైన నిట్టూర్పు వెలువడింది శేఖర్ కంఠంలోంచి. చేతిలోని అక్షింతలు నవ వధూవరుల మీద పడ్డాయి. "నీ సుఖమే నే కోరుతున్నా..." కళ్ళునీళ్ళతో నిండాయి. మనసులో వేదనా తరంగం తుత్తునియలైంది. గుండెలో ఆవే

శం పొంగిపొరలింది. ఇక అక్కడ నిలువలేక విసురుగా వెనక్కి తిరిగాడు సాగర్.హృదయాన్ని ఎవరో కత్తితో సుతారంగా కోస్తున్న బాధ. గట్టిగా కళ్ళుమూసుకున్నాడు సాగర్. ఎవరిదో ఓ చేయి సాగర్ తలని మృదువుగా స్పృశించింది. కళ్ళుతెరిచి చూశాడు సాగర్. ఎదురుగా పద్మ!

"చూడు సాగర్! మనిషికి జీతంలో సమస్యలు రావడం సహజం. ప్రతిమనిషికి పడుతూ కూర్చోవడం అవివేకం కూర్చోవటం అవివేకం. ఇలాంటి సమయంలోనే మనిషికి కావలసింది ఆత్మస్థయిర్యం"

ప్రతికలయికా విడిపోవటానికి మార్గం అంటారు. కానీ ఒక ఆడమగ కలయికలో ఎన్నెన్నో రంగుల కలలుకని తీరావిడిపోవాలంటే దానికి గొప్ప శక్తికావాలి. అంతశక్తి నాలోలేదు పద్మా! అన్నాడు సాగర్.

సముద్రంలో పయనిస్తున్న ఓడ గాలివానలో చిక్కుకున్నప్పుడు కనుచూపుమేరలో తీరం కనిపిస్తే ఆశ కలుగుతుంది. బ్రతుకుమీద తీపి పెరుగుతుంది. కానీ నాకంటికి ఆతీరమే కనిపించటం లేదు. నేనెలా బ్రతకాలి? గుండెలోని ఆవేదన అంతా వెళ్ళగక్కాడు సాగర్.

> ●●●
>
> **లత కంటిలోంచి కన్నీటి బొట్లు చెక్కిళ్ళ పైనుంచి జారి క్రిందపడ్డాయి.**
>
> ●●●


"తీరం కనిపిస్తుంది సాగర్! లత తాలూకూ జ్ఞాపకాలు పొరలు నీకంటికి అడ్డుపడ్తున్నాయి. అవి తీసి ప్రక్కకు పెట్టిచూడు! భవిష్యత్తును ఊహించు! అదృష్టదేవత స్వయంగా నీ బంగారు భవిష్యత్తుకు పర్చిన పూలదారి కనిపిస్తుంది". పద్మమాటలు సాగర్ హృదయంలో మలయమారుతాలై, సుగంధ పరిమళాలై, జాహ్నవీ తరంగాలై పరుగెడుతున్నాయి.

ఇద్దరి మధ్యా కాసేపు నిశ్శబ్దం!

బాగా రాత్రయినట్లుంది సాగర్! మళ్ళీ రేపు కలుస్తా! అంటూ లేచివెళ్ళింది పద్మ. పద్మ వెళ్ళాక చాలాసేపటి వరకూ నిద్రపట్టలేదు సాగర్ కు. సమయం రాత్రి 10 గంటలు కావస్తోంది. తలుపు టక్...టక్మని శబ్దం కావటంతో లేచి వెళ్ళి తలుపు టక్...టక్మని శబ్దం కావటంతో లేచి వెళ్లి తలుపు తెరిచాడు సాగర్.

ఎదురుగా కళ్యాణ్! ఆశ్చర్యపోయాడు సాగర్ మీరు...?

అంటుండగానే అదంతా తర్వాత చెప్తా! ముదటి లోపలికి నడిచి ఎదురెదురుగా కుర్చీల్లో కూర్చు



కథ

## 'రాప్' గాయకుడు అశోక్‌కుమార్

ఇండియాలో 'రాప్' సంగీతం పేరు చెబితే వినిపించే పేరు 'బాబా సైగల్' అతను ఆ సంగీతాన్ని విదేశాల నుంచి తీసుకొచ్చి విపరీతంగా ఆకర్షిస్తున్నాడు. కానీ రాప్ సంగీతం మన దేశంలో ఏనాడో ఉందట... మొట్టమొదటి సారిగా దానిని పాడిన వ్యక్తి 'అశోక్‌కుమార్', 'ఆశీర్వాద్' చిత్రంలో రేల్‌గాడీ రేల్‌గాడీ చుక్‌చుక్ చుక్ చుక్ బీచ్‌వాలా స్టేషన్ బోలె రుక్ రుక్ రుక్ రుక్'' అంటూ పాడాడు. అలా రాప్ మ్యూజిక్ ఇండియాలోనే జన్మించినా, తరువాత విదేశాలకు వెళ్ళి పాపులర్ అయ్యింది. మళ్ళీ దానిని బాబా సైగల్ తీసుకొచ్చాడు.



న్నాడు. కాసేపు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం ప్రళయ తాండవం చేసింది.

"నేను హత్య చేశాను!" నిశ్శబ్దాన్ని చీల్చేస్తూ అన్నాడు కళ్యాణ్.

సూటిగా కళ్యాణ్ కళ్ళలోకి చూశాడు సాగర్.

"ఎవరిని...?

"మా అమ్మని...."

వాతావరణం క్షణంలోనే మారిపోయింది. ముఖంపై చెమటలు రాసాగాయి. గుండెదడ ఎక్కువైంది.

"ఎందుకు?"

"దుర్గమ్మ నాసొంత తల్లికాదు. నాచిన్నతనంలోనే అమ్మ చనిపోయింది. చెల్లాయి, నేను చిన్నపిల్లలం కావటంతో తల్లిలేనిలోటు తీరాలనే మానాన్న ఈ దుర్గమ్మను పెళ్ళిచేసుకున్నాడు. ఇప్పుడు నాచెల్లికి పెళ్ళీడు వచ్చింది. మొదట నాపెళ్ళి జరిపించి ఒచ్చిన కట్నం డబ్బుతో చెల్లెల్ని పెళ్ళి జరిపెయ్యొచ్చని చెప్పింది దుర్గమ్మ. నాకు ఇష్టం లేకపోయినా నాచెల్లెలి భవిష్యత్తుకోసం తలవంచాను. తీరా ఇప్పుడేమో కట్నం డబ్బులు ఖర్చయిపోయాయంటుంది. చెల్లెల్ని యేకుంటివానికో, గుడ్డివానికో ఇచ్చి కట్టబెట్టాలని ప్రయత్నిస్తోంది. సహించలేక, ఓర్పునశించి చంపేశాను.

ఇదంతా నీకెందుకు చెబుతున్నానంటే నా భార్య— ఐ యామ్ సారీ! నా భార్యగా భావించబడుతున్న లత నీ ప్రేయసి కనుక. నాకెలా తెలిసిందని ఆశ్చర్యమా? పెళ్ళి పందిట్లోనే తెలుసుకున్నాను. నేనూ, లత లోకం దృష్టిలో భార్యాభర్తలం. నేను ఏనాడూ లత దగ్గర భర్తగా ప్రవర్తించలేదు. ఇద్దరు ప్రేమికులను విడదీయటం నాకు ఇష్టం లేదు! నా నమ్మకాన్ని వమ్ముచేయకు. వెళ్ళి లతను ఆదరించు! నా చెల్లెలి జీవితానికి ఓ దారి చూపించు.

ఎక్కువసేపు నేనిక్కడ ఉండటం శ్రేయస్కరం కాదు. ఏ క్షణంలోనైనా పోలీసులు రావచ్చు! నేను ఈ పరిహద్దులు దాటి వెళ్తున్నా! అదీ నిన్ను నమ్మి వెళ్తున్నా! గుడ్ బై! అంటూ వడి వడిగా లేచి వెళ్ళాడు కళ్యాణ్! అంతా కలలో మాదిరి జరిగిపోయింది. ఇంకా ఆశ్చర్యం లోంచి తేరుకోలేదు సాగర్! తర్వాత కొద్దిసేపటికి తన కర్తవ్య గుర్తుకు వచ్చింది. ప్యాంట్, షర్ట్ వేసుకొని బయటకు నడిచాడు.

★ ★ ★

"ఆటో" పిలిచాడు సాగర్.

"ప్రియదర్శిని వీధి! త్వరగా పోనీయ్" అన్నాడు సాగర్.

పావుగంటలో ఆటో ప్రియదర్శిని వీధిలో ఆగింది.

డబ్బు తీసుకొని ఆటో వెనక్కు తిప్పాడు డ్రైవర్.

అది మెయిన్ రోడ్డు. అక్కడి నుంచి లత ఇంటిని చేరాలంటే దాదాపు ఐదు నిముషాలు పడుతుంది.

తనకు తెలిసినంత వరకూ అక్కడో పబ్లిక్ టెలిఫోన్ ఉండాలి! చుట్టూరా దృష్టి సారించాడు. అక్కడికి కొన్ని అడుగుల దూరంలో కనిపించింది పరుగులాంటి నడకతో అక్కడికి చేరాడు. రిసీవర్ ఎత్తి కర్చీఫ్ అడ్డం వేశాడు. నంబర్ డయల్ చేశాడు సాగర్. "హలో! ఎస్.ఐ. నాగరాజు హియర్" గంభీరంగా వినిపించిందా గొంతు."

"సర్, మీరు వెంటనే ఇక్కడకు రావాలి. ఇక్కడో ఇంటి నుంచి కేకలు విన్పిస్తున్నాయి" కాసింత కంగారు జోడించి చెప్పాడు సాగర్.

"అడ్రస్...?"

"ప్రియదర్శిని వీధి, ఇం.నె. 1–10–146/ఏ,"

"ఓకే! ఇప్పుడే వస్తున్నాం" లైన్ కట్ చేశాడు ఇన్స్‌పెక్టర్.

"ఇంకో పదిహేను నిమిషాలలో పోలీసులు వస్తారు. అంతలోగా పని జరిగిపోవాలి" మనసులోనే అనుకున్నాడు సాగర్.

ఆలోచిస్తూ లత ఇంటిని చేరాడు. ఒక్కసారి ప్యాంట్ జేబు తడిమి చూశాడు. తాను వెంట తీసుకువచ్చిన కత్తి భద్రంగా జేబులోనే ఉంది. వాచీ వైపు చూశాడు! ఐదు నిముషాల సమయం గడిచిపోయింది. దాదాపు మరో పది నిముషాల సమయంలో తానో హత్య చేయాలి! అంత టెన్షన్ లోనూ చిన్న నవ్వు తొనికిసలాడింది సాగర్ పెదాలపై ఏమాత్రం శబ్దం రాకుండా మెల్లగా గేటు తెరిచి నే చిన్నగా జంప్ చేస్తూ ఓ మూల చేరాడు. చేతిలో కత్తి లైట్ వెలుతురుకు తళుకులీనుతుంది. అంతలో మళ్ళీ వినిపించిందా శబ్దం.. అప్పుడు తెలుసుకున్నాడు. అది గోడ గడియారం అని. మెల్లగా ముందుకు కదిలాడు సాగర్. "బహుశా దుర్గమ్మ పడుకునేది ఈ గది అయ్యుండవచ్చు" అనుకుంటూ తలుపు నెట్టాడు సాగర్. ఎదురుగా దుర్గమ్మ శవం రక్తపు మడుగులో! శవం ప్రక్కన ఓ కత్తి! ఆ కత్తితోనే కళ్యాణ్ దుర్గమ్మను చంపాడని అర్థం చేసుకున్నాడు సాగర్. అతని అమాయకత్వాన్ని నొచ్చుకుంటూ తీసి జేబులో వేసుకున్నాడు. తాను వెంట తీసుకువచ్చిన కత్తి బయటకు తీశాడు. దుర్గమ్మ శవాన్ని ఒక్క పోటు పొడిచి ఆ కత్తిని అక్కడే వదిలేసి బయటకు నడిచాడు సాగర్. ఈ పాటకు ఇన్స్‌పెక్టర్ దారిలో వస్తుంటాడు. తన

●●●

### మనిషికి జీవితంలో సమస్యలు రావడం సహజం.

●●●

పథకంలో మొదటి ఘట్టం ముగిసింది.

అక్కడి నుంచి లత గదివైపు అడుగులు వేశాడు సాగర్.

లోపలికి నడిచాడు సాగర్. మెల్లగా తలుపు నెట్టాడు. లోపల్నుంచి గొళ్లెం పెట్టలేదు. తలుపులు తెరుచుకున్నాయి. గుండెదడ ఎక్కువయింది. కళ్ళు ఎర్రగా మారాయి. అడుగు ముందుకు వెయ్యబోయాడు. కాళ్ళు వణుకుతున్నాయి. మళ్ళీ చేతి ప్యాంట్ జేబు మీదకు వెళ్ళింది. దాని స్థానంలో అది భద్రంగా ఉంది. ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాడు సాగర్. అక్కడ వాతావరణం అంతా నిశ్శబ్దంగా ఉంది. చీమ చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్దం.

ప్రళయానికి ముందు నిశ్శబ్దమేమో! తన అడుగుల చప్పుడు తనకే భయపెట్టసాగింది.

"టంగ్..." అంత నిశ్శబ్దంలో కర్ణకఠోరంగా వినిపించిందా శబ్దం. అదిరిపడ్డాడు సాగర్. వెంట

తలుపు శబ్దం కావటంతో లేచింది లత.

"సాగర్!" ఆశ్చర్యంగా అంది లత.

"అవును సాగర్ నేనే! నన్ను ప్రేమించి మోసగించావు కదా! పగ తీర్చుకోవటానికి వచ్చాను" సాధ్యమైనంత కఠినంగా అనడానికి ప్రయత్నిస్తున్నాడు సాగర్.

"సాగర్! ప్లీజ్! నన్నేం చెయ్యొద్దు!" ఒక్కో అడుగు వెనక్కువేస్తోంది లత.

వికృతంగా నవ్వాడు సాగర్. "తప్పించుకుపోలేవు లతా!"

కఠోరంగా వెలువడ్డాయి ఆ పదాలు సాగర్ నోటి నుంచి.

బయట పోలీసు జీపు ఆగిన శబ్దం. దాని కొరకే ఎదురు చూస్తున్నాడు సాగర్. బలవంతంగా పట్టుకోవటానికి ముందుకురికాడు సాగర్. వెంటనే పక్కకు తప్పుకుంది లత. ఆ వెంటనే ఓ చిన్న కేక వెలువడింది లత నోటి నుంచి.

"హెయ్ మిస్టర్, స్టాప్ దట్! డోంట్ మువ్! కదిలితే కాల్చేస్తా" రివాల్వర్ గురిపెట్టాడు ఇన్స్పెక్టర్ నాగరాజు.

తప్పుచేసిన వాడిలా తలకిందకు దించి చేతులు పైకెత్తాడు సాగర్.

★ ★ ★

ఆ మరునాటి ఉదయం "వివాహితపై అత్యాచార యత్నం, వృద్ధురాలి హత్య" హెడ్‌లైట్‌తో పేపర్లో వార్త!

ఆ వార్త చదివిన పద్మ, మొదట ఆశ్చర్యపోయింది. ఆ తర్వాత ఎక్కడో ఏదో మోసం జరిగింది అనుకుంది. సాగర్‌ను ఎలాగైనా రక్షించాలి" అని నిశ్చయించుకుంది.

తన తండ్రికున్న పలుకుబడితో బెయిల్ సంపాదించి సాగర్‌ను పోలీస్ కస్టడీ నుంచి బయటకు తీసుకువచ్చింది. జరిగిన కథ అంతా వివరించాడు సాగర్. కానీ కోర్టులో నిజం చెప్పటానికి మాత్రం అంగీకరించలేదు.

"శిక్ష నాకైనా పడాలి!

ఎట్టి పరిస్థితులలోనూ కళ్యాణ్‌కు శిక్షపడకూడదు. సమాజంలో లత ఓ నేరస్తుడి భార్య కాగూడదు" మొండిగా వాదిస్తున్నాడు సాగర్.

కోర్టులో డిఫెన్స్ లాయర్ ప్రయత్నాలేవీ సాగలేదు.

శవం ప్రక్కన పడివున్న కత్తిపై హ్యాండ్ ఫింగర్ సాగర్‌వే కావటం, హత్య సాగరే చేశాడనటానికి సాక్ష్యం. రెండవది అత్యాచారం. దానికి ప్రత్యక్షసాక్ష్యం ఇన్స్పెక్టర్ నాగరాజు. ఇంత బలంగా ఆధారాలున్నాయి. పైగా హత్య తానే చేశానని ఒప్పుకుంటున్నాడు సాగర్.

●●●

## హృదయాన్ని ఎవరో కత్తితో సుతారంగా కోస్తున్న బాధ. కళ్ళు మూసుకొన్నాడు సాగర్.

●●●

"నో! అతడు నిరపరాధి! అతన్ని విడిచిపెట్టండి" పద్మ ద్వారా నిజం తెలుసుకున్న లత కోర్టులో మొరపెట్టుకుంది.

ఆమె రోదన అరణ్యరోదనే అయ్యింది. మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. ఆ తర్వాత ఐదు సంవత్సరాలు సాధారణ జైలు శిక్ష. అది జస్టిస్ జయవర్ధన్ జడ్జిమెంట్, అలా గతం అంతా ఆ విధంగా లత మెదడులో కదలాడింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కళ్యాణ్ కొరకు ఎదురు చూస్తూనే ఉంది.

ప్రేమకు తుది మలుపు పెళ్ళి. ఆ మలుపు కాస్త మలుపు తిరిగితే త్యాగానికి దారి తీస్తుందేమో! నో, ప్రేమకు పర్యవసానం త్యాగం, అదీ ఈ విధమైన త్యాగం ఎప్పుడూ కాకూడదు. అది ఎలా సాధ్యం? శేఖరం లాంటి దండ్రులు మారాలా? లత లాంటి ఆడపిల్లలు మారాలా? లతదేం తప్పు? కులం తక్కువ వాడైన సాగర్‌ని పెళ్ళిచేసుకుంటే తాను సుఖపడవచ్చేమో, కానీ తన, చెల్లెండ్లని ఎవరు పెళ్ళిచేసుకుంటారు? ఇలా ఆలోచించే లతలాంటి ఆడవాళ్ళున్నంత వరకూ, అలా ఆలోచింపచేసే ఈ సమాజం మారనంత వరకూ సాగర్ లాంటి వారి ప్రేమకు పర్యవసానం ఈ విధమైన త్యాగం మాత్రమే!

సాగర్ త్యాగం ఫలిస్తుంది. తన కోరి తీరుతుంది. సముద్రంలో కలిసే నదిలాగా క్షణక్షణానికి లత, కళ్యాణ్‌ల మధ్య దూరం తగ్గసాగింది.

●



## 'ఆయేషా జుల్కా' కొత్త ప్రియుడు

పరిశ్రమలో 'ఆయేషా జుల్కా'ని కిలాడిగా చెబుతారు. తనకు సినిమా అవకాశాలు దొరికేందుకు గాను గతంలో 'అక్షయకుమార్, లారెన్స్ డిసౌజా, అయూబ్ ఖాన్, అమీర్ ఖాన్, అర్మాన్ కోహిలి' వంటి నటులు, దర్శకులతో ప్రేమకలాపాలు సాగించింది. ఇప్పుడు 'ఆదిత్యా పాంచోలి'తో వ్యవహారం నడుపుతూ అతని తాజా చిత్రంలో హీరోయిన్ పాత్రను సంపాదించే ప్రయత్నం చేస్తోంది. బ్రతుకు తెరువు తెలుసున్న అమ్మాయి.